విదాయర పంపిణీకి పరుపులు (మెట్రిస్సెస్) సిద్ధం

విశాలాంధ్ర - బొబ్బిలి : అంతర్జాతీయ రోటరీ సంస్థ, బొబ్బిలి రోటరీ క్లబ్ సామాజిక సేవ విభాగంలో భాగంగా వసతి గృహాల్లో ఉంటూ చదువు కుంటున్న బాల బాలికలకు పరుపులను సిద్ధం చేసినట్లు రోటరీ జిల్లా చైర్మన్ జెసి రాజు, క్లబ్ కార్యనిర్వాహక డైరెక్టర్ సింద్రీ శ్రీనివాసన్ లు శనివారం ఓ ప్రకటనలో తెలియ చేశారు. లక్ష 70వేలు విలువైన 150 పరుపులను బొబ్బిలి లో కళాశాల బాలికల వసతి గృహా విద్యార్థులకు ,రాంమభద్ర పురం మండలంలోని నెరేళ్ళవలస

గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు త్వరలో పంపిణీ చేయనున్నట్లు, అందుకు అవసరమైన సంబంధిత అధికారుల అనుమతి తీసుకోనున్నట్లు వారు తెలియ చేశారు.

స్మార్ట్ మీటర్లు, సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో వామపక్షాల, ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్

విశాలాంధ్ర - బొబ్బిలి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా కార్మిక ఉద్యోగ రైతు వ్యతిరేక విధానాలపైన ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని అందులో భాగంగానే ప్రజల నెత్తిన స్మార్ట్ మీటర్లు సర్దుబాటు చార్జీల భారం మోపి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల పైన ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మునకాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణం కామ్రేడ్ గంటి ప్రసాదం స్మారక భవనంలో విద్యుత్ రంగంలో స్మార్ట్ మీటర్లు సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశం లో ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మునకాల శ్రీనివాస్ఐ, సిపిఎం నాయకులు వి.శంకరరావు,ఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎం. గోపాలం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి గోపాలు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి శివ, ప్రగతి శీల కార్మిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు తమటాల అప్పలనాయుడు, రైతు సంక్షేమ సంఘం నాయకులు వేమిరెడ్డి లక్ష్మమ్మ నాయుడు, మహిళా సంఘం నాయకురాలు పుణ్యవతి మాట్లాడుతూ గతంలో వైసిపి ప్రభుత్వం ఆదానితో చేసుకున్న ఒప్పందాలు టిడిపి కూటమి ప్రభుత్వం అమలు చేయాలి అని చూస్తుంది. సర్దుబాటు చార్జీలు, స్మార్ట్ మీటర్లు తో ప్రజలపై విపరీత భారాలు పడుతున్నాయని నాయకులు అన్నారు. కూటమి పార్టీలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఉల్లంఘించారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఇంటింటా బిగించేందుకు ప్రభుత్వ సిద్ధపడిందని తెలిపారు. నాడు స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా మాట్లాడిన నారా లోకేష్ అధికారంలోకి వచ్చిన తర్వాత అవే స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధపడ్డారని తెలిపారు. ఆదాని కంపెనీకి లాభం చేకూర్చడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. ఆదాని రూపొందించిన స్మార్ట్ మీటర్ల వల్ల బిల్లులు భారీగా పెరుగుతున్నాయని అన్నారు. దీన్ని అన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. చుట్టుపక్కల ఉన్న దక్షిణాది రాష్ట్రాల్లో ఈ మీటర్లు మార్చబోమని ఉన్న వాటిని కొనసాగిస్తామని తేల్చి చెప్పారు. మన ప్రభుత్వం మాత్రం స్మార్ట్ మీటర్లు బిగించడానికి సిద్ధపడిందని అన్నారు. ప్రజలపై కోట్ల రూపాయల భారం పడేటువంటి స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సర్దుబాటు చార్జీలు లు స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని జూలై 29 సదస్సు జూలై 31 ఆగస్టు 4 వరకు ప్రచారం సంతకాలు సేకరణ ఆగస్టు 5 డిఇ ఆఫీసు ముందు ధర్నా చేపడతామని తెలియజేశారు ఈ కార్యక్రమాల్లో పారిశ్రామిక, వర్తక, వాణిజ్య ప్రజలు అందరూ పాల్గొవాలని తెలియజేసారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటమా

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఎబివిపి ఆధ్వర్యంలో స్థానిక బొడ్డువారి కూడలి దకిన వీధిలో ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా చైతన్య భారతి అనే పేరుమీద పాఠశాల నడిపి విద్యార్థులను అంధకారంలో నెట్టున పరిస్థితి ఏర్పడిందని, విద్యార్థుల జీవితాలతో చెలగాటమా అని అఖిలభారతి విద్యార్థి పరిషత్. డిమాండ్ చేస్తుందని ఏబీవీపీ విభాగ్ కన్వీనర్ బొబ్బాది సాయికుమార్ అన్నారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా పాఠశాల నడపడం వల్ల విద్యార్థులు రాబోవు రోజుల్లో చాలా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడు తుందన్నారు. కావున ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఆ పాఠశాలను మూసివేయాలనిఅఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హెచ్చరిస్తుందని లేని పక్షంలో నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వంశీ కుమార్, ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు

ప్లాస్టిక్ రహిత గ్రామాలే లక్ష్యంగా తీర్చిదిద్దాలి

ఎంపీడీఓ సిహెచ్. సూర్యనారాయణ

విశాలాంధ్ర - వేపాడ : ప్రస్తుతం గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగం ఎక్కువ అవుతున్నందున తద్వారా వచ్చే అనార్థాలను దృష్టిలో పెట్టుకొని ప్లాస్టిక్ రహిత గ్రామాలే లక్ష్యంగా తీర్చిదిద్దాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్. సూర్యనారాయణ అన్నారు. మండలంలోని వల్లంపూడి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యమును అంతమొందించాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నివారించాలని, ప్లాస్టిక్ వాడడం వలన క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు.ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ కి బదులు గుడ్డ సంచులను, వినియోగించాలన్నారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా క్లాప్ మిత్రులకు ఇవ్వాలన్నారు. చెత్తను వీధుల్లో వేయడం వలన అనారోగ్యంను కొని తెచ్చుకోవడంఅవుతుందని.అదే చెత్తను రిక్షాబండికి ఇస్తే చెత్త నుండి సంపద సృష్టించవచ్చుని. ఇది మన అందరి యొక్క బాధ్యత అన్నారు.అనంతరం వల్లంపూడి సచివాలయం నుండి చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ కాలుష్యమును అంతమొందించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. స్వచ్ఛత మరియు ప్లాస్టిక్ వినియోగం గురించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ రవికుమార్, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ దేవి, ఎం ఈ ఓపి.బాల భాస్కరరావు, హౌసింగ్ ఏఈ జి.గంగాధర్, సిహెచ్ఓ ఆంజనేయులు, ఏపీఓ ఎస్ ఆదిలక్ష్మి,స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ జి.రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు జి.పద్మ,అంగనవాడి, వెలుగు, ఆశ వర్కర్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు, క్లాప్ మిత్రాలు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

జిల్లా అంతటా దశలవారీగా ప్లాస్టిక్ నిషేధం : కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర - చీపురుపల్లి : జిల్లా వ్యాప్తంగా దశలవారీగా ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేస్తామని కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారు. చీపురుపల్లిలో శనివారం జరిగిన స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి మూడురోడ్ల కూడలి వరకు ర్యాలీ చేశారు. అనంతరం కూడలిలో మానవహారం నిర్వహించారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ నినాదాలు చేశారు. పంచాయితీ కార్యాలయం వద్ద జరిగిన సభలో హరిత రాయబారులను సన్మానించారు. ప్లాస్టిక్ ను రూపుమాపేందుకు కట్టుబడి ఉంటానని, పారిశుధ్యాన్ని మెరుగుపరుస్తానని అందరిచేతా, జెడ్పీ సీఈవో సత్యనారాయణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, పారిశుధ్యాన్ని మెరుగు పరచడం, పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడానికి ప్రతీ నెలా స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుమని చెప్పారు. నెలకో థీమ్ తో నిర్వహిస్తున్నామని, ప్లాస్టిక్ నిర్మూలనే లక్ష్యంగా ఈ నెల కార్యక్రమాన్ని చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం విరివిగా వాడుతున్న ప్లాస్టిక్ ను దశలవారీగా నిషేధించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. క్రమేపీ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడమే కాకుండా, ప్రత్యామ్నాయాలను కూడా అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్లాస్టిక్ నిర్మూలనలో, పారిశుధ్యాన్ని మెరుగు పరచడంలో క్లాప్ మిత్రాల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, సర్పంచ్ ఎం.సుధారాణి, రౌతు కామునాయుడు గవిడి నాగరాజు విసినిగిరి శ్రీనివాసరావు కోట్ల కృష్ణ, ఎంపీడీఓ సురేష్, తహసీల్దార్ ధర్మరాజు, ఇతర అధికారులు, నాయకులు, సచివాలయ, వైద్యారోగ్య శాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి : జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్లాస్టిక్ ప్రతి ఒక్కరి నిత్య జీవితం లో భాగమైపోయిందని , అయితే ప్లాస్టిక్ తో మన ఆరోగ్యాన్ని మనమే నాశనం చేసుకుంటున్నామని, ప్లాస్టిక్ అత్యంత ప్రమాదకరమని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర లో భాగంగా శనివారం గంటస్థంభం నుండి బాలాజీ కూడలి వరకు జరిగిన ర్యాలీ లో మంత్రి పాల్గొన్నారు. అనంతరం బాలాజీ కూడలి లో జరిగిన కార్యక్రమం లో మంత్రి అనిత పాల్గొని ప్రసంగించారు. ఈ మూడవ శనివారం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతమొందిద్దాం అనే నినాదం తో ప్రభుత్వం రాష్ట్రమంతటా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం పై ఒక్క రోజులో మార్పు రాదనీ, ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయం చూడాలన్నారు.

డ్వాక్రా, మెప్మా సంఘాల ద్వారా పేపర్ , జనప నార , కాటన్ తో బ్యాగులను తయారు చేసే యూనిట్ల ను స్థాపించేలా శిక్షణ కు ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో చిన్న చిన్న యూనిట్లను స్థాపించడం ద్వారా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, తద్వారా ప్లాస్టిక్ నియంత్రణ కు కూడా కృషి జరుగుతుందన్నారు. చెత్త నుండి సంపదను సృష్టించే ముఖ్యమంత్రి రాష్ట్రం లో పని చేయడం మన అదృష్టమని, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి చెత్త నిర్వహణ కు రాష్ట్ర వ్యాప్తంగా కృషి చేస్తున్నారని తెలిపారు. తడి చెత్త, పొడి చెత్త వేర్వేరు గా డిస్పోజ్ చేయాలనీ ఇంటి నుండే చెత్త నిర్వహణ జరగాలని తెలిపారు.శాసన సభ్యులు అదితి విజయలక్ష్మి గజపతి రాజు మాట్లాడుతూ ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ ను నిరోధించాలని, ప్లాస్టిక్ కాన్సర్ వ్యాధి కారకమని తెలిపారు. టీ దుకాణాల్లో ప్లాస్టిక్ కప్పు లని వినియోగించరాద న్నారు. ఈ సందర్భంగా 12 మంది పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. అనంతరం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర లో భాగంగా ప్లాస్టిక్ నిషేదానికి నడుం కడతాం అనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశం లో సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్, డి.సి.ఎం.ఎస్. చైర్మన్ గొంప కృష్ణ , మున్సిపల్ కమీషనర్ నల్లనయ్య, సి.పి.ఓ బాలాజీ, ఆర్.డి.ఓ కీర్తి, కార్పొరేటర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇప్పలవలసలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర - మెరకముడిదాం : మెరకముడిదాం మండలంలో గల ఇప్పలవలస గ్రామంలో శనివారం నాడు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమం పెదబంటుపల్లి అంజనీ ఫెర్రో ఎల్లాయిస్ ఆధ్వర్యంలో జరిగింది. ప్లాస్టిక్ వాడకం - ఆరోగ్యానికి హానికరం, పర్యావరణ పరిరక్షణ - మనందరి భాధ్యత మొదలుగు నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సర్పంచ్ బెహరా రామలింగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామంలో ప్లాస్టిక్ నిషేధం అమలుకు ప్రతీ ఒక్కరూ సంహరించాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ వాడటం వలన అనేక అనర్ధాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. పర్యావరణ పరిరక్షణ మనందరి భాద్యత. కనుక ప్రతీ ఒక్కరూ గృహలు వద్ద మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంజనీ ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమ ఇంచార్జి ఎస్ ఎస్ ముఖర్జీ,గ్రామ పెద్దలు కెంగువ సాంబ, మిరియాల ప్రసాద్, కెంగువ మురళి,పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, విద్యార్డులు పాల్గొన్నారు.

తెర్లాం : మండలం లో శనివారం జరిగిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఆర్. రాంబాబు, తెర్లాం సర్పంచ్ బోనేల రూప, ఎంపి టి సి ఆనంద్, ఇతర శాఖల నుండి మండల అధికారులు, అంగన్వాడి సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనికి చేసిన జిల్లా వైద్యాధికారిని జీవనరాణి

విశాలాంధ్ర - పూసపాటిరేగ : గోవింద పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంని జిల్లా వైద్యాధికారి జీవనరాణి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు., ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలో ఏ విధంగా జరుగుతున్నాయో పరిశీలించారు. రోగులను అడిగి తెలుసుకున్నారు. యాప్ ల్లో ఈ హెచ్ ఆర్, ఆర్‌సిహెచ్‌లను అప్లోడ్ వివరాలు తెలుసుకున్నారు. ప్రాణాంతక వ్యాధులైన డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, త్వరిత గతిన వ్యాధులను గుర్తించి వెంటనే వైద్యం అందించాలని ఆమె ఆదేశించారు. ఆరోగ్య కేంద్రానికి చుట్టుపక్కల ఉన్న ప్రాంతమంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె తెలిపారు. ఆరోగ్య కేంద్రంలోని పూర్తిగా ప్రసవాలు జరిగే విధంగా చూడాలని ప్రసవాల అనంతరం తల్లిని బిడ్డను అతి జాగ్రత్తగా చూసుకోవాలని ఎటువంటి పిర్యాదు లేకుండా పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి జవనరాణి, గోవిందపురం పీహెచ్సీ వైద్యాధికారులు ఎ. వెంకట సుధా, సిహెచ్ ప్రతాప్. సీసీ రాజు, ఆరోగ్య అవగాహన అధికారి అనిల్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ సామగ్రి వినియోగిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - లక్కవరపుకోట : - ప్లాస్టిక్ సామాగ్రి వినియోగిస్తే ఎంతటి వారి అయినా కఠిన చర్యలు ఉంటాయని డివిజనల్ పంచాయతీ అధికారి ఆర్ శిరీష రాణి తెలిపారు. శనివారం మండలంలోని గంగు బూడి, మల్లీ వడు పంచాయతీ స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ తొలిత గంగు గుడి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి తడి, పొడి చెత్తల వినియోగాన్ని పరిశీలించారు. తడి, పొడి చెత్తలో వేరువేరుగా తరలించే విధంగా ఉండేలాగా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శి అల్లు సుభద్ర కు సూచనలు చేశారు. మల్లీ వీడు పంచాయతీలో రోడ్లపైనున్న పొడి చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. అలాగే పాన్ షాపులు, కిరాణా దుకాణదారులు కు ప్లాస్టిక్ సామాగ్రి వినియోగిస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ప్లాస్టిక్ వినియోగం వలన వచ్చే అనర్థాలను వివరించారు. ఎప్పటికప్పుడు పరిసర ప్రాంతాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు లో ప్రభుత్వం సరఫరా చేసిన చెత్తకుండీలను వినియోగించి బహిరంగంగా చట్టవేయకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ అప్పారావు, డిప్యూటీ ఎంపీడీవో కుమార్, కార్యదర్శి ఎం జె చంద్రకళ పాల్గొన్నారు.

గుడిమళ్ళ శిరసా రఘురాం సేవలకు పురస్కారం

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : అఖిల భారత బ్రాహ్మణ మహా సంఘం ఆధ్వర్యంలో నరసరావుపేటలో కాసు కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన సంఘం వైస్ ప్రెసిడెంట్, పూర్వ రాష్ట్ర పతులు డా.సర్వేపల్లి రాధాక్రుష్ణన్, పివి.నరసింహారావు మనుమడు, ప్రముఖ పారిశ్రామికవేత్త గౌరవార్ధం సుబ్రహ్మణ్యం చేతులమీదుగా విజయనగరం జిల్లాకు చెందిన ఆదర్శ పాఠశాల అండ్ కళాశాలకు చెందిన ఉపన్యాసకులు,విజయ భావన కార్యవర్గ సభ్యులు, కవయిత్రి గుడిమెళ్ళశిరీషా రఘురాం చేస్తున్న సాహిత్య సేవలను గుర్తించి శాలువాతో సన్మానించి సాహిత్య శిరోమణి బిరుదు అందజేసారు. అలాగే విజయనగరం జిల్లా కు చెందిన ఆధ్యాత్మిక ప్రవచకులు పీసపాటి రఘురామాచార్యులు శ్రీ రామ పాదుకా సేవా సమాఖ్య ద్వారా రామాయణం వాక్ యజ్ఞం, ద్వారా చేస్తున్న సనాతనధర్మం పరిరక్షణను గుర్తించి శాలువాతో సన్మానించి శ్రీ రామ పాదుకా సేవక బిరుదును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇంద్రగంటి ప్రసాద్ శర్మ, శ్రీగురుపుస్కార పరిశీలకులు పి.టి.జిరంగా చార్యులు, తిరుపతి సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, సభ నిర్వాహకులు ప్రముఖ జ్యోతిష్య సిద్ధాంతి చల్లా శ్రీనివాస శర్మ తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనతోనే పేదలకు న్యాయం

విశాలాంధ్ర - చీపురుపల్లి : కూటమి ప్రభుత్వ పాలనలోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని చీపురుపల్లి మండలం రావివలస సర్పంచ్ వనస జానకిరామ్ మణికంఠ అన్నారు. తెలుగు దేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా రాయ వలస పంచాయతీ పరిధిలోని ఇంటింటి ప్రచారాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కూటమి పాలనతో పేదలకు న్యాయం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తాయని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం అధ్యక్షులు పైల త్రినాథ్ వార్డు మెంబర్ రేవల్ల శ్రీను విజయ కమిటీ చైర్మన్ పి.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా తయారీ స్థావరాలపై పోలీసులు దాడులు

విశాలాంధ్ర - వంగర : మండలంలో వీ వీఆర్‌పేట గ్రామం నాగావళి నది ఒడ్డున 1500 లీటర్ల నాటు సారా తయారీ బెల్లం ఊటలు పై పోలీసులు దాడులు జరిపి ధ్వంసం చేశారు. శనివారం నాడు వంగర ఎస్ఐ షేక్ శంకర్ ఆధ్వర్యంలో పోలీసులు నాటు సారా తయారు కోసం ఊరబెట్టిన బెల్లం ఊటలను కనుగొని డ్రమ్ముల తో ఉన్న వాటిని బయట పారబోసి పూర్తిగా ధ్వంసం చేశారు.ఈ మేరకు ఎస్ ఐ షేక్ శంకర్ ఈ విషయాన్ని వెల్లడించారు. నాటు సారా ఊటలు పారబోసి డ్రమ్ములను స్వాధీనం చేసుకొన్నారు.

పేదరికం లేని సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - మెంటాడ : ప్రజా సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని టిడిపి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని ఇప్పలవలస గ్రామంలో పర్యటించిన వెంకట్రావు ఇంటింటా తిరిగి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ అరులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం అందాలనే ఉద్దేశంతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి పేద ప్రజల ఆర్థిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేసిందని గుర్తు చేశారు. గత పాలనలో అమ్మ ఒడిలో ఇంటికి ఒక్కరికే వచ్చేదని కూటమి ప్రభుత్వంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం పథకం కింద నగదు జమ చేసినట్లు వారు తెలిపారు. టిడిపి కార్యకర్తలు నాయకులు ఐక్యంగా ఉంటూ సంక్షేమ పథకాలను అభివృద్ధిని ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియచేసి కూటమి ప్రతిష్టను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరుకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గెద్ద అన్నవరం సర్పంచ్ గెద్ద పైడిరాజు జక్కువ పిఎసిఎస్ అధ్యక్షులు ఆర్నపిల్లి సత్యం సొసైటీ డైరెక్టర్ మణిపూరి రామచంద్రుడు బాయి వెంకట్రావు గెద్ద కాశీ తాడ్డి తిరుపతి పల్లె సింహాద్రి ఎవర్ని అప్పారావు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆదాయ మార్గంలో నడిపేందుకు కృషి

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతినగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసి చైర్మన్ గోపాల రాజు ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వ హించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి వర్యులు కొండపల్లి శ్రీనివాస్ విచ్చేసి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జిడిపి 27% ఆదా యం వ్యవసాయం ద్వారా లభిస్తుందని అన్నారు. దీనిని బలోపేతం చేసేందుకు విజన్ డాక్యుమెంట్లో చేర్చినట్లు తెలిపారు. రైతుల ఆదాయం పెం చేందుకు అవసరమైన సేవలపై ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు గంట్యాడ శ్రీదేవి, కోరాడ కృష్ణ, మీసాల జానకిరామ్ మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

పలు కేసులు ఉన్న నిందితుడు కుప్పిలి నవీన్‌పై పి.డి.యాక్ట్

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : చట్టాన్ని తరుచూ ఉల్లంఘిస్తూ, ప్రజాశాంతికి భంగం కలిగిస్తూ, సమాజానికి ప్రమాదకరంగా మారుతూ, భౌతికదాడులకు పాల్పడుతూ, పలు కేసుల్లో నిందితుడిగా అరెస్టయిన రాజాం మండలం గురువాం గ్రామానికి చెందిన కుప్పిలి నవీన్ (19సం.లు) అనే వ్యక్తిపై పి.డి.యాక్ట్ ప్రయోగించి, ముందస్తు నేర నియంత్రణ చర్యల్లో భాగంగా అతడిని నిర్బంధించి, విశాఖపట్నం కేంద్ర కారాగానికి తరలించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.విజయనగరం జిల్లా రాజాం మండలం గురువాం గ్రామంలో నివాసం ఉంటున్న నిందితుడు కుప్పిలి నవీన్ అనేవ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడి, ప్రజలతో అహంకారంతో దురుసుగా ప్రవర్తిస్తూ, ఇతరులకు హాని కలిగించే విధంగా చిన్న చిన్న విషయాలకే గొడవలు పడుతూ, భౌతిక దాడులకు పాల్పడుతూ, గత ఐదు సంవత్సరాల్లో విజయనగరం జిల్లా రాజాం పోలీసు స్టేషనులో 4 కేసుల్లోను, సంతకవిటి పోలీసు స్టేషనులో 8 కేసుల్లోను (మొత్తం 12కేసులు) నిందితుడిగా అరెస్టు అయ్యారన్నారు. కుప్పిలి నవీన్ ప్రవర్తన

సమాజానికి హానికరంగా మారుతున్న కారణంగా నేరాల నియంత్రణకు జిల్లా పోలీసుశాఖ చేపడుతున్న ముందస్తు చర్యల్లో భాగంగా కుప్పిలి నవీన్ (19 సం.లు)పై పి.డి.యాక్ట్ అమలు చేయాలని కోరుతూ రాజాం పోలీసులు జిల్లా పోలీసు కార్యాలయంకు ప్రతిపాదనలు పంపగా, వాటిని సిఫార్సుచేస్తూ జిల్లా కలెక్టరు డా. బి.ఆర్. అంబేద్కర్ గార్కి ప్రతిపాదనలు పంపామన్నారు. నిందితుడు కుప్పిలి నవీన్ పై ఇప్పటికే రాజాం పోలీసు స్టేషనులో రౌడీ షీటు ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. రాజాం పోలీసుల ప్రతిపాదనలను జిల్లా కలెక్టరు డా.బి.ఆర్.అంబేద్కరు పరిశీలించి, నిందితుడి ప్రవర్తన సమాజానికి ప్రమాదకరంగా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తిగా మారుతున్నాడని భావించి, నిందితుడు కుప్పిలి నవీన్ ను నిర్బంధించి, విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగించినా, చైన్ స్నాచింగ్స్, రోబరీ, గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణకు పాల్పడినా, భూదురాక్రమణలకు పాల్పడినా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, సమాజానికి ప్రమాదకరంగా మారితే ఉపేక్షించేది లేదన్నారు. అటువంటి నిందితులను గుర్తించి, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలుచేపట్టడానికి వెనుకాడ బోమన్నారు. నిందితుల ప్రవర్తనను ఎప్పడప్పుడు పరిశీలించి, అటువంటి వ్యక్తులపై షీటు ప్రారంభించడం, పి.డి.యాక్టుకు ప్రయోగించడం, నేరాల నియంత్రణకు ముందస్తుగా నిర్బంధిసామన్నారు. కావున, నిందితులు సత్ప్రవర్తనతో, చట్టాన్ని గౌరవిస్తూ జీవించాలని, నేర ప్రవృత్తిని విడనా డాలన్నారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తులపైనా, వివిధ క్రిమినల్ కేసుల్లో అరెస్టు కాబడిన నిందితులపై నిరంతర నిఘా ఉంటుందని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చరించారు.

సోంపురంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని సోంపు రం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి వి.కృష్ణారావు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రతి నెల మూడవ శనివారం ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ వాడకం వలన క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని. ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వినియోగానికి ప్రత్యామ్నాయంగా ఉన్న గుడ్డ సంచులను, వినియోగించాలన్నారు. గ్రామంలో గల ఇళ్ల చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని. చెత్తను వీధుల్లో వేయడం వలన అనారోగ్యాలు వస్తాయన్నారు.ముందుగా సోంపురం సచివాలయం నుండి గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ కాలుష్యమును అంతమొందించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. స్వచ్ఛత మరియు ప్లాస్టిక్ వినియోగం గురించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మురిపిండి గంగరాజు, అంగనవాడి కార్యకర్తలు,ఆశ వర్కర్లు, క్లాప్ మిత్రాలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM
O.S. 1496/2023
Between:
M/s. Lakshmi Finance Private Limited, Rep.by its Special Power of Attorney Holder, Kondra Anand ...Plaintiff
And
Peketi Suresh & another...Defendants
SUMMONS
To,
D-1: Peketi Suresh, S/o. P. Simhachalam, aged 31 years, R/at D.No.1-133, Latchireddi Street, Ullibhadra, Garugubilli, Vizianagaram-535463.
D-2: Muvvala Hemasundara Rao, S/o. Krishna Murty Naidu, aged 27 years, R/at Pedda Veedhi, Balagudaba, Parvathipuram, Vizianagaram-535501.
Please take notice that the above named plaintiff has instituted the above suit against both of you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **31-07-2025** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **31-07-2025** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, ex-parte as per law.
(By Order of the Hon'ble Court)
TULALA VENKATESWARA RAO & KURUMUJI KOTESWARA RAO
Advocates, Visakhapatnam-530002

గ్రామ సమృద్ధి స్థాపాక ప్రణాళిక 2025-26పై శిక్షణ

విశాలాంధ్ర-తెర్లాం : మండలంలో గ్రామ సమృద్ధి స్థాపాక ప్రణాళిక 2025-26 (విలేజ్ ప్రోస్పరిటి రిజవెన్స్ ప్లాన్) శిక్షణ కార్యక్రమం ద్వారా గ్రామైక్య సంఘాల సభ్యులకు శనివారం మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు వద్దకు వెళ్లి జీవనోపాదికి కావలసిన సభ్యులను డోర్ టూ డోర్ వెళ్లి వాళ్లకు ఎం ఏమి జీవనోపాధి కోసం నిధులు ఇస్తే వ్యాపారం చేసుకుని అట్టడుగు నుంచి ముందుకు వస్తారో వాళ్ళనుంచి అడిగి తెలుసుకుని రికార్డులు రూపం లో తయారు చేసి పొందుపరచి రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర ప్రభుత్వాలకు నిధులు మంజూరు చేసి వాళ్ళు కాళ్ళు మీద వాళ్ళు నిలబడేలా ఉపాధి కల్పించాలనే ఉద్దేశం తో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఏ పి ఎం విలేకర్లతో పేర్కొన్నారు, ఎం పి ఎం తో పాటు సి సిలు త్రినాథ్, పాపారావు, రమాదేవి, విఓఏలు పాల్గొన్నారు.

విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలి : ఎంఈఓ

విశాలాంధ్ర-వేపాడ : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల 2025-26 విద్యా సంవత్సరమునకు గాను ఉపాధ్యాయులు విద్యార్థుల సర్వతోముకాభివృద్ధికి కృషి చేయాలని మండల విద్యాశాఖాధికారి పి.బాలభాస్కరరావు అన్నారు. మండల కేంద్రమైన వేపాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల క్లస్టర్ సమావేశాన్ని ఆయన శనివారం పరిశీలించారు. ఈ సమావేశములో ఉపాధ్యాయులు అందరూ విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అలాగే విద్యార్థులకు అందించిన సర్వ శిక్ష అభియాన్ పాఠశాల కిట్స్‌ను చక్కగా వినియోగించుకునే విధంగా సూచనలు సలహాలు అందించాలన్నారు. అలాగే విద్యార్థుల యొక్క బయోమెట్రిక్ పూర్తి చేయాలని, ఎన్రోల్మెంట్ డ్రైవ్, విద్యార్థుల రోల్ పెంచేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని, ఉపాధ్యాయులకు ఇచ్చిన హ్యాండ్ బుక్స్ సద్వినియోగం చేయాలని, మొదలగు అంశాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాటశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.ఎస్ వల్లి, క్లస్టర్‌లోని అన్ని పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీతం కళాశాలలో ఉద్యోగ అవకాశాలపై వెబినార్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సత్య ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్(సీతం) ఇంజనీరింగ్ కళాశాలలో ఈ.సి.ఈ విభాగంలో వి.ఎల్.ఎస్.ఐ & సెమి కండక్టర్ పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలపై వెబినార్ ని నిర్వహించారు. ఈ వెబినార్ కి వి.ఎల్.ఎస్.ఐ సంస్థ కి చెందిన ఫిజికల్ డిజైన్ ఇంజనీర్ అపూర్వ గెస్ట్ స్పీకర్ గా ఉపన్యాసం ఇచ్చారు. ఈసందర్భంగా ఆమె వి.ఎల్.ఎస్.ఐ ప్రాముఖ్యత, ప్రస్తుత సెమికండక్టర్ పరిశ్రమ, శాలరీ ప్యాకేజీ, కీలక సాంకేతిక ఉపకరణలు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె సెమీకండక్టర్ పరిశ్రమలో ఆచరణాత్మకమైన విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ వెబినార్ లో కళాశాల సంచాలకులు డాక్టర్ మజ్జి శశి భూషణ రావు, ప్రధానోపాధ్యాయులు డాక్టర్ డి.వి.రామమూర్తి, ఈ.సి.ఈ విభాగాధిపతి డాక్టర్ టి.డి.వి.ఎ నాయుడు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

హరికథా పాఠ్యాంశానికి ప్రతిపాదనలు పంపించండి

భారతీయ జనతా పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : దక్షిణ భారతదేశంలోనే గజపతులచే ప్రప్రథమంగా నెలకొల్పబడిన విజయనగరం మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో హరికథ పాఠ్యాంశానికి ప్రతిపాదనలు పంపించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు బవిరెడ్డి శివప్రసాద్ రెడ్డి కోరారు. ఇటీవలె సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టిన మండపాక నాగలక్ష్మి ని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి హరికథా పితామహుడు మదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు 1919 నుండి 1936 వరకు 17 సంవత్సరాలు ప్రథమ అధ్యక్షులుగా పనిచేసిన విజయనగరం ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో హరికథ పాఠ్యాంశం లేకపోవడం బాధాకరమని అన్నారు. రాష్ట్రంలో విజయనగరం రాజమండ్రి, విజయవాడ, నెల్లూరు, కర్నూలు, గుంటూరు ఆరు చోట్ల సంగీత కళాశాలలు ఉన్నాయని ఒక్కచోట కూడా హరికథ పాఠ్యాంశం లేక రాబోయే తరానికి హరికథ కనుమరుగై పోయే పరిస్థితి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో సౌత్ మండల అధ్యక్షులు ఇప్పిలి గోపాలకృష్ణ, నీటి సంఘం అధ్యక్షులు కంది సీతారాం, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బూర జగ్గారావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టియులో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జేఎన్‌టియు జివిలో శనివారం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛత ప్లాస్టిక్ నిర్మూలన తదితర అంశాలపై కార్యక్రమాన్నినిర్వహించారు. దీనికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ రాజేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి జె నాగరాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జిజే నాగరాజు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించుకోవాలని, వాటికి బదులుగా పర్యావరణానికి హాని చేయనటువంటి చెక్క అటువంటి పదార్థాలతో తయారుచేసినటు వంటివి వాడాలని చెప్పారు. ప్రిన్సిపాల్ ఆర్ రాజేశ్వరరావు మాట్లాడుతూ, 120 మైక్రాన్స్ కంటే తక్కువగా ఉండేటటువంటి ప్లాస్టిక్ కవర్లను, వస్తువులను వాడకుండా ఉండేటట్లుగా చూడాలని కోరారు. వీటివల్ల క్యాన్సర్ వంటి పలు రకాల జబ్బులు వస్తాయని చెప్పారు. పెద్దపెద్ద చదువులు చదువుకున్న వారు కూడా వేడి వేడి ఆహార పదార్థాలను ఈ పల్చటి ప్లాస్టిక్ కవర్లలో ఉపయోగించటం బాధాకరమని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఈ విషయంపై అవగాహన కలిగించాల్సిన అవసరము ఎంతో ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని వివిధ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్స్ ,అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు ఇంజనీరింగ్ కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ల సహకారంతో కాలేజీ విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ విభాగం తరపున, యూనివర్సిటీ కోఆర్డినేటర్ మణికుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాసులు, డాక్టర్ బి ధర్మారావు పాల్గొన్నారు.

రైల్వే సమస్యలను సకాలంలో పరిష్కరించాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బాడంగి : బొబ్బిలి నియోజవర్గ నెలకొన్న రైల్వే సమస్యలను సకాలంలో పరిష్కరించాలని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్వి ఎస్ కే కే రంగారావు కోరారు. మండలం దుంకిన వలస రైల్వే స్టేషన్ లో నెలకొన్న సమస్యలను రైల్వే అధికారుల దృష్టికి శనివారం తీసుకెళ్లారు. విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు బొబ్బిలి నియోజకవర్గం శాసనసభ్యులు రంగారావు (బేబీ నాయన), ఈస్ట్ కోస్ట్ డివిజన్ రైల్వే అధికారులతో కలసి జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేసి, బొబ్బిలి నియోజకవర్గం పరిధిలో గల డొంకనవలస ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు, రాజమహల్ గేట్ రైల్వే రోడ్డు విస్తీర్ణం , మల్లంపేటలో రైల్వే కాంపౌండ్ వాల్ సమస్యలను వారు దృష్టికి తీసుకెళ్లారు. రైల్వే శ్రామికుల సమస్యలు, బొబ్బిలి స్టేషన్ లో వందే భారత్ రైలు ఆగుట కొరకు, బొబ్బిలి గూడ్స్ వేగాన్ లోడింగ్, అన్లోడింగ్ పాయింట్ నిమిత్తం తదితర అంశాలు వారికి వివరించారు. బొబ్బిలి రైల్వే పరిసర ప్రాంతాలలో స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకొని వారి నుండి వినతి. పత్రములను స్వీకరించి, సంబంధించిన రైల్వే మరియు ఇంజనీరింగ్ అధికారులతో కలసి పూర్తి పర్యావేక్షణ చేసారు. అనంతరం విశ్లేషణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోస్ట్ డివిజన్ రైల్వే అధికారులకు నివేదికను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమం. బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు ,అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ రవి వర్మ మరియు రైల్వే ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులు, స్టేషన్ సిబ్బంది, రైల్వే కాంట్రాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : వైకాపా ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం రెండవ రోజు కొత్తపేట, కూరాకుల వీధి నుండి మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రారంభించారు. గడపగడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను, నెరవేర్చిన హామీలను అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు చేస్తున్న మోసాలను, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీలను ప్రజలకు వివరించే దిశగా వార్డు పర్యటనలను ప్రారంభించామన్నారు. ఎన్నికల్లో చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు అంతా మోసమని అందులో ఏ ఒక్కటి అమలు చేయలేదని ఆరోపించారు. ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టి తీరా గెలిచాక హామీలను మరిచారని, ప్రజలకు మోసపూరిత హామీలు గానే మిగిలాయని ఆయన అన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారు. ఇలా చెలరేగిపోతే ప్రజల నుంచి గుణపాఠం తప్పదు అన్నారు. సంక్షేమ పథకాల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రజల దృష్టికి తీసుకు వెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, జిల్లా పార్టీ ఉప అధ్యక్షులు ఎస్.వి.వి రాజేష్, స్థానిక కార్పొరేటర్ ఇసరపు రేవతి దేవి, జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ బొద్దాన అప్పారావు, వైఎస్ఆర్సిపి జోనల్ ఇన్చార్జులు ఈశ్వర్ కౌశిక్, ముచ్చు శ్రీను, బాడసింగి ఈశ్వరరావు, స్థానిక కార్పొరేటర్లు బుంగ భానుమూర్తి, మారోజు శ్రీనివాసరావు, గాదం మురళి, పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇసరపు రామకృష్ణ, కాళ్ల సూరిబాబు, విలక శ్రీను, రామేశ్వరపు రామారావు, కొయ్యానా జగదీష్ తో పాటు వైసిపి కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రైతుబజార్‌ను కొనసాగించాలి

పట్టణ పౌర సంక్షేమ సంఘం సంతకాల ఉద్యమం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పాత మహారాజ ఆసుపత్రి వద్ద ఉన్న రైతు బజార్‌ని కొనసాగించాలని శనివారం రైతు బజార్ వద్ద విజయనగరం పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంతకాల ఉద్యమం రెడ్డి శంకరరావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ముందుగా సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనా రాయణ సంతకం చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ రైతులకు అన్యాయం చేస్తే రైతులతో కలిసి రైతుబజార్ నీ కాపాడుకోవడం కోసం పట్టణ పౌర సంక్షేమ సంఘం చేస్తున్న పోరాటంతో కలిసి పోరాటం చేస్తామన్నారు. 1999 నుంచి రైతు బజార్ అక్కడ ఉందన్నారు. అప్పటి నుంచి 26 ఏళ్లుగా 50 కుటుంబాలు ఆధారపడి ఉన్నాయన్నారు నగర ప్రజలకుఅన్ని విధాలా అందుబాటులో ఉన్న స్థలం ఎమ్మెల్యే అతిధి గజపతి, అశోక్ గజపతిరాజు 26 ఏళ్లు పాటు ఊరుకొని ఇప్పుడు రైతుబజార్ భూమి మాదిఅని ఎకరా 48 సెంట్లు భూమి కాజేయాలనీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడం సరికాదన్నారు. విద్యా దాతలు ,భూ దాతలు అని చెప్పుకొని ఈ విధంగా చేయడం సమంజసంగా లేదన్నారు. అద్దెలు కట్టుకొని,పన్ను లు చెల్లించి కూరగాయలు అమ్ముకొని జీవనం సాగిస్తున్న వారిని తీసేయడమనేది వారి పొట్టకొట్టడం తప్ప మరొకటికదన్నారు. ప్రస్తుతం అక్కడ భూమి ఖరీదైనది కాబట్టి ఈ భూమిని లాగేసుకోవడానికి ఇటువంటి ప్రయత్నం చేయడం దుర్మార్గం తప్ప మరొకటి కాదన్నారు.పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్య దర్శి రెడ్డి శంకర రావు మాట్లాడుతూ ప్రభుత్వానికి అద్దెలుచెల్లించి రైతు బజార్లో కూరగాయలు అమ్ముకుని జీవనం సాగిస్తున్న రైతులు కుటుంబాలు రోడ్డున పడేస్తే తప్పని పరిస్థితుల్లో పోరాడాతున్నామని. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు బాధ్యత వహించి ప్రాధ్యాన్నయం చూపించాలి. అంతవ రకు రైతులు రైతు బజారు అక్కడే కొనసాగించాలని కోరారు న్యాయం జరిగే వరకు రైతులు తో కలిసి పోరాటం కొనసా గిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాంజీ సిఐటియు జిల్లా కార్యదర్శి కె. సురేష్, అంగన్ వాడి జిల్లా గౌరవ అధ్యక్షులు వి.లక్ష్మి,ఐద్వా జిల్లా కార్యదర్శి పి. రమణమ్మ, సిఐటియు నగర కార్యదర్శి బి రమణ, జగన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

భూకబ్జాలకు పాల్పడుతున్న జనసేన నాయకుడు

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ విసనగిరి శ్రీనివాసరావు భూ కబ్జాలకు పాల్పడుతూ పేదలకు అన్యాయం చేస్తున్నారని చీపురుపల్లి పట్టణ పరిధిలోని అగ్రహారంనకు చెందిన పలువురు నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం నాడు చీపురుపల్లి ప్రెస్ క్లబ్ వద్ద వారు విలేకరులతో మాట్లాడారు. భూ కబ్జాలకు పాల్పడుతున్న విసనగిరి పేదలకు న్యాయం చేస్తానన్న జనసేన నేత పవన్ కళ్యాణ్ హామీలను నీరు కారుస్తున్న అంటూ వారు ఆరోపించారు. 2019లో అప్పటి రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ప్రస్తుత జడ్పీ చైర్మన్ మద్ది శ్రీనివాసరావు సారాధ్యంలో వైయస్సార్ కాలనీలో సుమారు 750 కుటుంబాలకు నివాసాలను కల్పించడానికి భూ సేకరణ చేశారన్నారు. అప్పటికే కొంత మంది వద్ద భూములను కొనుగోలు చేసి తన పేరుతో జనసేన నాయకుడు తప్పుడు దృవపత్రాలపైన సంతకాలు చేయించుకొని వాటిని అమ్మకాలకు మార్పు చేశారన్నారు. నామమాత్రపు కాగితాలపై సంతకాలు చేయించుకుని ఆ ఆ సమయంలోనే విసనగిరి శ్రీనివాసరావు భూకబ్జాలకు పాల్పడ్డారన్నారు. ప్రస్తుతం వివాదంలో ఉన్న రహదారికి సంబంధించి అప్పటి తెలుగుదేశం పార్టీ నాయకులు రెండుసార్లు రహదారి నిర్మాణం కోసం బిల్లులు చేయించుకున్న సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. జగనన్న కాలనీలో సాగి నారాయణ రాజు కి సర్వే నెంబర్104,15 లో 60 సెంట్లు భూమి గనిబంటాగా ఉండేదని దాని పేరుతో కూడా నారాయణ రాజు బిల్లులు చేయించుకుని స్వాహా చేశారని వారు ఆరోపించారు. 1995లో అగ్రహారంనకు చెందిన రైతులు తమ పొలాలకు వెళ్లడానికి అవసరమైన రోడ్డును ఏర్పాటు చేసుకున్నారన్నారు. అదే రహదారిని తెలుగుదేశం పార్టీ అధికార నాయకులు పలు రకాలుగా వాడుకొని ప్రస్తుతం వివాదం సృష్టిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో చీపురుపల్లి మండలానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొసిరెడ్డి రమణ, గవిడి సురేష్, బలగ రమేష్ కర్ణపు ఆదినారాయణ , కోరాడ మహేష్ ,తదితరులు పాల్గొన్నారు..

ఎమ్మెల్యే చొరవతో సమ్మె విరమించిన పారిశుద్ధ్య కార్మికులు

విశాలాంధ్ర-లక్కవరపుకట: గత రెండు రోజులుగా ఎంపీడీవో కార్యాలయం ముందు మండలంలో గల అన్ని గ్రామ పంచాయతీల పారిశుధ్య కార్మికులు, క్లాప్ మిత్ర కార్మికులు గత తొమ్మిది నెలలుగా జీ త భత్యాలు లేక కుటుంబ పోషణ భారం అవుతుండటం వలన సమ్మె పాటించడంతో అటుగా వెళుతున్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి చూసి అధికారులకు పారిశుధ్య కార్మికులు సమస్యలు పరిష్కరించండి అని తెలపడంతో శనివారం ఎంపీడీవో ఎస్ అప్పారావు జోక్యం చేసుకొని శిబిరం వద్దకు వచ్చి తాత్కాలికంగా రెండు నెలలు బకాయిలు విడుదల చేస్తామని ప్రభుత్వము నిధులు మంజూరు చేసిన వెంటనే ఉన్న బకాయిలు మొత్తం విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో సమ్మె విరమింప చేస్తున్నామని మండల సిఐటియు అధ్యక్షులు టి వెంకటరమణ, క్లాప్ మిత్ర కార్మికుడు జి వెంకటరావు తెలిపారు. ఇచ్చిన మాట ప్రభుత్వాధికారులు నిలబెట్టుకోకపోతే భవిష్యత్తు కాలంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

మహారాజా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో మెడికేషన్ కౌన్సిలింగ్ క్యాంప్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక మహారాజా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లోని ఫార్మకోలాజీ విభాగ ఆధ్వర్యంలోప్రేమ సమాజం వృద్ధాశ్రమంలో మెడికేషన్ సపోర్ట్ & డ్రగ్ అడహెరెన్స్ పై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో కౌన్సిలింగ్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా వృద్ధులకు వారు తీసుకుంటున్న ఔషధాల సరైన వినియోగం, వాటి పక్కవీపరీత ప్రభావాలు ఔషధాలను నిరంతరంగా వాడటం ఎందుకు అవసరమో వివరించడమైనది. అలాగే ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసి, వాటిని ఎప్పుడు, ఎలా వాడాలో వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. రామయ్య మాట్లాడుతూ వృద్ధుల ఆరోగ్య పరిరక్షణలో మెడికల్ కౌన్సిలింగ్ ఒక కీలక భాగమని ఔషధాల సరైన వినియోగంపై అవగాహన కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణంమెరుగుపడుతుందన్నారు. ఈ శిబిరంలో ఫార్మకోలాజీ విభాగంలోని అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ప్రేమ సమాజం నిర్వాహకులు కళాశాల టీమ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్లాస్టిక్ నియంత్రణతోనే ప్రాణవాయువు దక్కుతుంది

విశాలాంధ్ర-చీపురుపల్లి : మానవ మనుగడకు అవసరమైన స్వచ్ఛమైన గాలిని పీల్లి అనుకుంటే ప్లాస్టిక్ ను నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని విజయనగరం జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. శనివారం నాడు చీపురుపల్లిలోని స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరిగిన భారీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి మూడురోడ్ల కూడలి వరకు ర్యాలీ చేశారు. అనంతరం కూడలిలో మానవహారం నిర్వహించారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ నినాదాలు చేశారు. పంచాయితీ కార్యాలయం వద్ద జరిగిన సభలో హరిత రాయబారులను సన్మానించారు. ప్లాస్టిక్ ను రూపుమాపేందుకు కట్టుబడి ఉంటానని, పారిశుధ్యాన్ని మెరుగుపరుస్తానని అందరిచేతా, జెడ్పీ సీఈవో సత్యనారాయణ తో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, పారిశుధ్యాన్ని మెరుగు పరచడం, పర్యావరణ పరిరక్షణపట్ల అవగాహన కల్పించడానికి ప్రతీ నెలా స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుమని చెప్పారు. నెలకో పథకంతో పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. ప్లాస్టిక్ నిర్మూలనే లక్ష్యంగా ఈనెల కార్యక్రమాన్ని చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం విరివిగా వాడుతున్న ప్లాస్టిక్‌ను దశలవారీగా నిషేధించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. క్రమేపీ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడమే కాకుండా, ప్రత్యామ్నాయాలను కూడా అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్లాస్టిక్ నిర్మూలనలో, పారిశుధ్యాన్ని మెరుగు పరచడంలో క్లాప్ మిత్రాల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, వల్లి రెడ్డి శ్రీనివాసనాయుడు, ఇప్పిలి అనంతం, సర్పంచ్ ఎం.సుధారాణి, రౌతు కామునాయుడు గవిడి నాగరాజు విసినిగిరి శ్రీనివాసరావు కోట్ల కృష్ణ, ఎంపీడీఓ సురేష్, తహసీల్దార్ ధర్మరాజు, ఇతర అధికారులు, నాయకులు, సచివాలయ, వైద్యారోగ్య శాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బొబ్బిలి : స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడో శనివారం బొబ్బిలిపురపాల సంఘం పరిధిలో ఏర్పాటుచేసిన స్వచ్ఛంద కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్‌బాబు పాల్గొని మున్సిపల్ సిబ్బంది సచివాలయం సిబ్బంది హాజరై ముందుగా ప్రతి సెక్షన్లో కూడా స్వచ్ఛంద కార్యక్రమాన్ని చేపట్టి అనంతరం పర్యావరణ పరిరక్షణ కోసం సమాజంలో ప్రతి ఒక్కరు ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది తో ప్రతిజ్ఞ చేపట్టి అందులో భాగంగా ఈ వారం నాటి థీమ్ అయిన ప్లాస్టిక్ వాడకం నిషేధం దానికి అనుబంధంగా ప్రత్యామ్నాయ వస్తువుల వాడాలని ప్రజలకు తెలియపరచి ప్రతి ఒక్కరూ ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులను ప్రతి ఒక్కరు బహిష్కరించి, వాతావరణాన్ని కలుషితం చేయకుండా కాపాడాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు.. ప్లాస్టిక్ వస్తువుల వల్ల వాతావరణం పూర్తిగా కలుషితమై, ప్రతి ఒక్కరు అనారోగ్య బారిన పడుతూ,మనిషి ఆయుర్దాయం రోజు రోజుకి తగ్గిపోతుందని, కాబట్టి మానవాళి మనుగడ కోసం ప్రతి ఒక్కరు ఆలోచించి,ప్లాస్టిక్ వస్తువులను నిషేధించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ కుమార్, రెవెన్యూ ఆఫీస్ నాగరాజు, టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్ జగన్మోహన్‌రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ మురళి మరియు మున్సిపల్ సిబ్బంది, వార్డు కౌన్సిలర్స్, టిడీపీ నాయకులు పాల్గొన్నారు.

రాజాం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న "స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్" కార్యక్రమం కింద, జూలై నెలలో "ప్లాస్టిక్ కాలుష్యానికి అంతం" అనే థీమ్‌తో అవగాహన కార్యక్రమాన్ని జూలై 19న జిఎంఆర్ఐటి, రాజాం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో డోలపేట గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎంఆర్ఐటీ క్యాంపస్ నుంచి డోలపేట చెక్‌పోస్ట్ జంక్షన్ వరకు విద్యార్థులు ర్యాలీగా నడిచి

అక్కడ మానవహారాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి డోర్ టూ డోర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా 120 మైక్రాన్లకు తగ్గ ప్లాస్టిక్ కవర్‌లు, ప్లాస్టిక్ స్పూన్లు, స్ట్రాల్స్, కప్పులు, ప్లేట్లు వంటివి ఎలాంటి హానికరమైనవో వివరించి వాటి బదులుగా ఏవేవో ప్రత్యామ్నాయాలు వాడవచ్చో ప్రజలకు వివరించారు. విద్యార్థులు "ప్లాస్టిక్ దయ్యం" వేషం వేసుకొని వారి మెడలో ప్లాస్టిక్ వస్తువులను వేలాడదీసుకొని ప్రజలకు ప్లాస్టిక్ వల్ల కలిగే హానిని వివరించడం ప్రజలను ఆకట్టుకొంది. ఈ కార్యక్రమాన్ని జీఎంఆర్ఐటీ ప్రిన్సిపాల్ డా. సిఎల్‌విఆర్ఎస్‌వి ప్రసాద్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. యువత ఈ విషయంలో కీలక పాత్ర పోషించాలి. అనవసరమైన ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడంలో అవగాహన సృష్టించడమే మొదటి అడుగు. ఒక స్మార్ట్, సస్టైనబుల్ ఫ్యూచర్ కోసం ప్రతి ఒక్కరు ఒక చిన్న మార్పు చేసుకుంటే, అది పెద్ద మార్పుకు దారితీయగలదు. విద్యార్థులు మాత్రమే కాదు, ప్రజలు కూడా జీవనశైలిలో మార్పు తీసుకురావాలి.ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు సామాజిక బాధ్యతను నేర్చుకుంటారు అని అన్నారు. యువత ఈ దిశగా మార్గనిర్దేశం చేస్తూ ప్రజల్లో మార్పు తీసుకురావాలి అని పేర్కొన్నారు. తరువాత ఆయన స్వయంగా ర్యాలీలో పాల్గొని విద్యార్థులకు ఉత్తేజాన్ని కలిగించారు. కార్యక్రమంలో రాజాం మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ హరిప్రసాద్, అసోసియేట్ డీన్ స్టూడెంట్ అఫైర్స్ డా. వి. రాంబాబు, ఫిజికల్ డైరెక్టర్ డా. బి.హెచ్. అరుణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కె.వి.ఎస్. ప్రసాద్, 150 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రాజాం మున్సిపాలిటీ అధికారులు, బుచ్చింపేట గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజాం : రాజాం వికాస్ తరంగిణి శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ పై జి. సి.ఎస్. ఆర్. డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా విద్యార్థులను పోటీ తత్వాన్ని పెంచే విధంగా టిటివి రమణమూర్తి విద్యార్థులకు అవగాహన

కల్పించారు. అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు మొదటి బహుమతి గెలుపొందిన విద్యార్థి ఆర్.ఎల్. గణపతి శర్మ, థర్డ్ బీకాం, ద్వితీయ బహుమతి, వై. స్నేహలత బిఎస్సీ జువాలజీ, తృతీయ బహుమతి డి.యోగ వర్ధన రావు బహుమతులు వికాస్ తరంగణి అధ్యక్షులు వాకచర్ల పైడిరాజు చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పురుషోత్తమ రావు, తెలుగు పండితులు విశ్వనాథం సభ్యులు కోరాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మెంటాడ : ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడుతూ పర్యావరణాన్ని

పరిరక్షించుకుందామని యం.పి.డి.ఓ భానుమూర్తి పిలుపు నిచ్చారు. శనివారం పంచాయతీ కార్యదర్శి కృష్ణ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర లో భాగంగా మెంటాడ సచివాలయం నుండి పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించిన అనంతరం భానుమూర్తి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకంలో ప్రజలు చైతన్యవంతులు కావాలన్నారు. ప్లాస్టిక్ భూతం మూలంగా ఇప్పటికే పర్యావరణం నాశనమైందని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం వలన క్యాన్సర్ మహమ్మారి మనిషి ప్రాణాలను హరించడమే కాకుండా పర్యావరణాన్ని మింగేస్తుందని ఇకనైనా ప్రజలు మేల్కొని ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదిద్దామని, ప్లాస్టిక్ కవర్లు బదులు క్లాత్ బ్యాగ్ లు వాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో డిప్యూటీ ఎంపీడీవో విమలకుమారి ముగడ రామలింగేశ్వర రావు కార్యాలయం సిబ్బంది ఏ.యన్.యమ్ సంతోషి ఆశా వర్కర్లు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

శృంగవరపుకోట రూరల్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాల

శృంగవరపుకోటలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛత ఆంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కళాశాలలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛత ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఈ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ రహిత సమాజం ఏర్పాటాలని ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. ప్లాస్టిక్ నిరోధించడం వల్ల స్వచ్ఛమైన సమాజం ఏర్పడుతుందని ప్లాస్టిక్ రహిత సమాజమే ప్రభుత్వ ధ్యేయమని తెలియజేశారు సాస కోఆర్డినేటర్ చల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ సమాజం ఏర్పాడాలని ఆలోచనతో ఈరోజు స్వర్ణాంధ్ర స్వచ్ఛత ఆంధ్ర కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ప్లాస్టిక్ ఎక్కువగా ఉపయోగించడం భూమిలో కుల్లకపోవడం వల్ల సమాజం కలుషితం అవుతుందని మానవ ఆరోగ్యానికి హానికరమని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్లాస్టిక్ రహిత సమాజంపై ర్యాలీ నిర్వహించడం, మానవహారం, కాలేజీలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కే వాసుదేవరావు, ఐక్యూ ఏ సీ కోఆర్డినేటర్ డాక్టర్ వి.సుధీర్, ఎన్సిసి ఆఫీసర్ డాక్టర్ జి ఈరన్న , ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ రేచర్ల శ్రీలక్ష్మి, ఎన్.ఎస్.ఎస్. పి ఓ భాస్కరరావు, చల్లా శ్రీనివాసరావు సీనియర్ అసిస్టెంట్ యు వి ఎస్ ఎన్ రాజు, కె అప్పలరాజు, లక్ష్మణ్, విద్యార్థులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వెన్నె పంచాయతీలో అవినీతి జరగలేదు ఇవోపిఆర్‌డి ఉమా వెల్లడి

విశాలాంధ్ర - జామి : మండలంలోని వెన్నె గ్రామ పంచాయతీలో ఎటువంటి అవినీతి జరగలేదని మండల పంచాయితీ విస్తరణాధికారి ఉమా తెలిపారు. శనివారం ఆమె విశాలాంధ్రతో మాట్లాడుతూ గ్రామ పంచాయితీలో నిధులు దుర్వినియోగం అయినట్లుగా గ్రామానికి చెందిన ఓవ్యక్తి ఫిర్యాదు చేయడంపై తాను విచారణాధికారిగా గ్రామానికి వెళ్ళి విచారణ చేసినట్లుగా తెలిపారు. సదరు ఫిర్యాదిదారున్ని విచారణ సమయంలో ఫిర్యాదు అంశాలను తెలుసుకుని వాటిపై పరిశీలన చేయడం జరిగిందన్నారు. కానీ ఫిర్యాదులలో పేర్కొన్న విదంగా ఎక్కడా అవినీతి జరగలేదని స్పష్టమయిందన్నారు. ఈమేరకు ఫిర్యాది దారుడు సైతం అంగీకరించడం జరిగిందన్నారు.

పూసపాటి అశోక్ గజపతి రాజును కలిసి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఇంచార్జి మంత్రి వంగలపూడి అనిత

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు నామినేట్ అవడం చాలా సంతోషం అని హెూంమంత్రి అనిత అన్నారు. శనివారం బంగ్లాలో గోవా గవర్నర్ గా నియమితులైన అశోక్ గజపతిరాజును మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ విజయనగరం జిల్లాతో పాటు రాష్ట్ర, దేశ వ్యాప్తంగా కూడా అశోక్ గజపతిరాజు సేవలు విస్తరించాయి అనడానికి ఇదొక ఉదాహరణ అని అన్నారు.రాజకీయాల్లో ఎలాంటి వ్యక్తికి అయిన ఏదో ఒక చిన్న నింద అయినా ఉంటుంది. కానీ అశోక్ గజపతిరాజు మాత్రం కడిగిన ముత్యంలాంటి వ్యక్తి నీతికి, నిజాయితీగా విలువులకు మారు పేరు అశోక్ గజపతిరాజు అని అన్నారు. చిన్న రికమండేషన్ చెయ్యమని ఎవ్వరైనా వెళ్ళినా, మీకు రికమండేషన్ చేస్తే, ప్రజాస్వామ్యంలో మరొక వ్యక్తి నష్టపోతారని చెప్పిన ఏకైక వ్యక్తి అశోక్ గజపతిరాజు మాత్రమేనని అన్నారు. అశోక్ గజపతిరాజు గత యాభై ఏళ్లుగా విజయనగరం జిల్లాకు అనేక సేవలు చేశారన్నారు. ఎంతో మందికి సేవలు అందిస్తూ, మాన్సాస్ ట్రస్ట్ ను నడుపుతున్న మంచి మనసున్న వ్యక్తి, ఆయన వారసత్వంగా ఆయన కుమార్తెను ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. సమాజానికి మంచి చేయాలని ఆలోచనతోనే ఆయన కుమార్తె ను కూడా రాజకీయాల్లోకి తీసుకు వచ్చారని అన్నారు. అజాత శత్రువుగా పేరు పొందిన వ్యక్తి అశోక్ గజపతిరాజు, అలాంటి వ్యక్తిని గత వైసీపీ ప్రభుత్వం ఎన్ని విధాలుగా ఇబ్బంది పెట్టిందో అందరికీ తెలుసు ఆ రోజు అశోక్ చాలా బాధపడ్డారు. నేనే స్వయంగా దగ్గర నుండి చూసాను. ఏదో రకంగా ఆయన్ను ఆయన కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టారని కొనియాడారు. జగన్ కక్షలు కడితే- చంద్రబాబు సేవలను గుర్తించారని, లెజెండరీ పర్సనాలిటీ అయినటువంటి అశోక్ ను కూడా ఎన్నో విధాలుగా ఇబ్బందులు పెట్టారన్నారు.యుద్ధానికి కూడా ఒక సమయం ఉంటుంది. కానీ జగన్ చేసే యుద్ధానికి సమయం లేదు. రాత్రి పగలు అని తేడా లేకుండా కక్షలు కడుతూ కేసులు పెట్టి వేధించే వాడని ఆమె అన్నారు. అందుకే 151 నుండి 11 సీట్లకు దిగజారారని , ఎంతో మంది సీనియర్లను టచ్ చేశాడు... అందుకే అదః పాతాళానికి పడిపోయాడన్నారు. సమాజానికి ఉపయోగపడే విధంగా రాజకీయాలు చేయాలి. విలువలు, ఆదర్శం, నీతి , నిజాయితీ కలిగిన అశోక్ గజపతిరాజు లాంటి వ్యక్తిని చూసి ఎంతో నేర్చుకున్నామన్నారు.

ఏపీ మోడల్ స్కూల్‌లో ఆరోగ్య పరీక్షలు

విశాలాంధ్ర - దత్తిరాజేరు : మండలంలో గల షికారుగంజి ఆదర్శ పాఠశాల నందు ప్రిన్సిపల్ ఏం ఈశ్వరరావు ఆధ్వర్యంలో రక్త పరీక్షలు మరియు మలేరియా పరీక్షలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 400 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు . రక్త పరీక్షల్లో తక్కువ రక్తం ఉన్న పిల్లలకు ప్రిన్సిపల్ ఈశ్వరరావు మరియు హెల్త్ ఎడ్యుకేషన్ టీచర్ సిహెచ్ రాజేష్ విద్యార్థులు యొక్క తల్లిదండ్రులకు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి వారు తీసుకోవలసిన జాగ్రత్తలు క్లుప్తంగా వివరించి విద్యార్థులకు ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామని ఉపాధ్యాయులందరూ అన్నారు. విద్యార్థులు ఆరోగ్యం పట్ల ఎంతో శ్రద్ధ చూపించాలని కోరారు. టెస్టులు నిర్వహించిన ఆరోగ్య శాఖ సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో డి. శ్రీనివాసరావు, ఏం యమున, కె.ప్రవలిక మరియు ఆశా వర్కర్ లు పాల్గొన్నారు.

చంద్రబాబు అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడిపిస్తున్నారు

విశాలాంధ్ర -గరివిడి : పట్టణం లో తెలుగు దేశం ప్రభుత్వం చేపట్టిన ' తొలి అడుగు '' కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామం లో డోర్ టు డోర్ ప్రచారంలో మాజీ మంత్రివర్యులు చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు పాల్గొన్నారు. ప్రతీ ఇంటికి వెళ్లి తెలుగు దేశం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆ గ్రామస్తులకు వివరించారు. ముఖ్య మంత్రి చంద్ర బాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో తీసుకు పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సారేపాక సురేష్ కుమార్, తెలుగు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పైల బలరాం, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సచివాలయం సిబ్బందికి సన్మానం

విశాలాంధ్ర - గుర్ల : మండలంలో పాలవలస సచివాలయం సిబ్బంది బదిలీపై వెళ్లిన వారికి ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం వ్యవస్థ ద్వారా గత ఐదేళ్లు ప్రజలకు, ప్రభుత్వానికి వారిదిగా నిలిచారని కొనియాడారు. ఎక్కడ పని చేసిన ప్రజలకు అందు బాటులో ఉండాలని సూచించారు కార్యక్రమంలో సర్పంచ్ వల్లూరు రాము, నాయకులు బుర్లె శ్రీనివాసరావు, అప్పల నాయుడు, అచ్చం నాయుడు, రాము నాయుడు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

చింతలవలసలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర - డెంకాడ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం చింతలవలస గ్రామపంచాయతీలో ఈవోపీఆర్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మార్వో రాజారావు ఎంపీడీవో వైభవాని హాజరైనారు ఈ సందర్భంగా వారు గ్రామాల్లో షాపు యజమానులకు ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన నిర్వహించారు.

రసాబాసగా మారిన జామి మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - జామి : మీరు రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలనకు అనుగుణంగా మండలంలో పరిపాలన చేస్తున్నారు.మీరు ఒకవైపు మాత్రమే కొమ్ముకాస్తున్నారు. ఇరవువైపులా ఫిర్యాదు వస్తే సమన్యాయం చేయాలి కదా.. అని మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు అంతా కలిసి తహశీల్దార్ కృష్ణంరాజును నిలదీసారు. మండలంలోని గొడుకొమ్ములో స్థానిక సర్పంచ్ పిల్లలభవానీకి చెందిన కోళ్ళపారం షెడ్లను కొద్ది రోజులక్రితం రెవెన్యూ ఆధ్వర్యంలో కూల్చివేసారు. ఈవిషయమై సభ్యులంతా కలిసి శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో రెవెన్యూపై విరుచుకుపడ్డారు. ఎంపిపి సబ్బవరపు అరుణ అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో అన్ని శాఖల ప్రగతిపై చర్చ బాగానే జరిగింది. చివరిగా రెవెన్యూ అంశం ప్రస్తావనకు వచ్చేసరికి అందరూ లేచి గగ్గోలు పెట్టారు. తహశీల్దార్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. ఒకవైపు న్యాయం చేయడం దారుణమని ఆరోపించారు. నోటీసులో ఇచ్చిన సమయం వరకు కూడా ఆగకుండా పైనుంచి అధికార పార్టీ వత్తిళ్ళకు లొంగి షెడ్లను కూల్చి వేసారని సభ్యులు ఆరోపించారు. అయితే తాను వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేసి నిర్ణయం తీసుకోవడంఽ జరిగిందని, మిగిలిన ఫిర్యాదులపై కూడా పరిశీలన చేస్తానని తహశీల్దార్ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జెడ్‌పిటిసి గొర్లె సరయు జోక్యం చేసుకుని అంతా సమన్యాయంగా విదులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అంతకు ముందు పలు శాఖల అధికారులు మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో నీలం అప్పలనాయుడు, వైస్ఎంపిపిలు గేదెల వెంకటరావు, ఎన్నింటి విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం అందించాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర - విజయనగరం : ఉపాధి హామీ పథకం కూలీలకు 307 రూపాయలు కనీస వేతనం అందించుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో డుమా మరియు ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు లక్ష్యం, కనీస వేతనంపై సమీక్ష చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాకు కేటా యించిన కోటి ముప్పది మూడు లక్షల పని దినాల లక్ష్యం పూర్తి చేయాలన్నారు. మండల, గ్రామ స్థాయి వారీగా లక్ష్యాలు నిర్దేశించుకుని నెలాఖరుకు పూర్తి చేయాలన్నారు. లక్ష్యాలు సాధనకు అధి కారులు రోజు వారి సమీక్ష నిర్వహించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కనీస వేతనం 307 రూపాయలు అందించాల్సి ఉండగా జూలై నెలలో 264 రూపాయలుగాను, సరాసరి వేతనం 213 రూపాయలు గా ఉందని కనీస వేతనం అందించుటకు పనులు కేటాయించాలని తెలిపారు. ఇంజ నీరింగ్ పనులకు సంబంధించి 75 శాతం పైగా పూర్తి చేసిన పనులు, అత్యవసరంగా చేపట్ట వలసిన పనులు వెంటనే పూర్తి చేయాలని, వాటి వివరాలు సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డుమా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్. శారదా దేవి, ఇంజనీరింగ్ అధికారులు, ఏపీడీలు, ఏపీవోలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - బాడంగి : రాష్ట్రం అభివృద్ధి పథం లో ముందుకు సాగాలంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వలెనే సాధ్యం అవుతుందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. సువరపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో తెంటువలస గ్రామంలో ఆయన పాల్గొన్నారు, ఆయన తో పాటు ఎమ్మెల్యే బేబీ నాయన బుడా చైర్మన్ తెంటు లక్ష్మి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు నాటికి ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ వాటిని అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకి దక్కుతుందన్నారు. ఏడాది కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలను కూటమి ప్రభుత్వం పొందుతుందని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్ల వలసిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. అనంతరం వారంతా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం గడిచిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు.. గడిచిన ఏడాదిలో తమ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, త్వరలోనే మిగతా హామీలను కూడా అమలు పరుస్తామని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మానా పురం గ్రామ ప్రజలు తమకు రైల్వేటేషన్ ఏర్పాటు చేయాలని ఎంపీకి వినతిపత్రం అంద జేసారు. ఆయా గ్రామాల ప్రజలు తరుపున మడక తిరుపతిరావు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం కొమటిపల్లిలో ఉన్న రైల్వే స్టేషన్ ఈ గ్రామాలకు చాలా దూరమని, సరైన రోడ్డు మార్గం లేదని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాడంగి మండలం టీడీపీ అధ్యక్షులు తెంటు రవి, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మడక తిరుపతిరావు, వైస్-ఎంపీపీ శ్రీ సింగిరెడ్డి భాస్కరరావు, చిరంజీవి మాస్టారు, మాజీ ఎంపీపీ బొంతు త్రినాథ గారు, ఎంపీటీసీ పాలవలస గౌరు, నాయకులు, క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామ సమృద్ధి స్థాపక ప్రణాళికపై గ్రామ సంఘ అధ్యక్షులకు, విఓఏలకు శిక్షణ

విశాలాంధ్ర - బాడంగి : బాడంగి మండల మహిళా సమాఖ్య వెలుగు కార్యాలయములో గ్రామ సమృద్ధి స్థాపక ప్రణాళిక పై గ్రామ సంఘాల సభ్యులకు,విఓఏ లకు శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు . ఈ శిక్షణను కేంద్ర మంత్రిత్వ శాఖ పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ లో ఎన్.ఆర్.ఎల్..ఎం.లను అనుసరించి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఏపిఎం రత్న కుమార్ తెలిపారు. ..గ్రామ సమృద్ధి స్థాపక ప్రణాళికను అన్నీ గ్రామ పంచాయితీలలో గ్రామ సంఘ సభ్యులు, స్వయం సహాయక సంఘ సభ్యులను భాగస్వాములుగా చేసి విపిఆర్. పి. తయారు చేసి గ్రామ సభలలో ఆమోదం తీసుకోవాలని సూచించారు. అదే విధంగా లో దీనిని పొందుపర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రత్నకుమార్ సిసిలు విఓఏలు, అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

జిందాల్ నిర్వాసితుల ఫిర్యాదులు పై తక్షణ విచారణ : కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర - విజయనగరం : జిందాల్ భూ సేకరణ లో నిర్వాసితులైన లబ్ధిదారులకు అన్యాయం జరగకుండా చూస్తామని కలెక్టర్ బి ఆర్ అంబేద్కర్ హామీ ఇచ్చారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో లోకసత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ తో కలసి చీడిపాలెం, ముషిడిపల్లి, చిన ఖండేపల్లి, కిల్తాం పాలెం, మూల బొడ్డవర గ్రామాలకు చెందిన 10 మంది రైతులు తమాకు జిందాల్ భూములకు సంబంధించి ఇంతవరకు నష్టపరిహారం అందలేదని ఫిర్యాదు చేసారు. అందుకు సంబంధించిన దస్త్రాలు కలెక్టర్ కు చూపించి వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ కేఆర్‌సిసి డిప్యూటీ కలెక్టర్ మురళిను విచారణాధికారిగా నియమిస్తూ నిజ నిర్ధారణ చేసి పూర్తి నివేదిక ఇవ్వవలసిందిగా ఆదేశించారు. నివేదిక ప్రకారం తగినచర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఈకార్యక్రమం కాంద్రేగుల ప్రసాద్, డిప్యూటీ కలెక్టర్ మురళి పాల్గొన్నారు.

గోగు పంట సాగులో మెలుకులు పాటించాలి

విశాలాంధ్ర - బాడంగి : గోగు పంట సాగులో రైతులు మెలుకులు పాటించడం వలన మంచి దిగుబడి సాధించవచ్చు అని శాస్త్రవేత్త చిట్టిబాబు అన్నారు దొంకినవలస గ్రామంలో జిల్లా శాస్త్రవేత్తలు గోగు పంటను శనివారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఈ పంట ఊరవేత సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు చూపించారు. రైతులకు గోగు పంట సాగు లో మెలుకువలు తెలియజేశారు. గోగు ఊరబెట్టే సమయంలో పొడి జల్లడం నార నాణ్యత బాగుంటుంది అని అన్నారు. విజయనగరం శాస్త్రవేత్త డాక్టర్ కెల్ల లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రస్తుతం వరి ఎక్కడైనా బెట్టకు గురై అవకాశం ఉన్నట్లు అయితే 19-19-19 లీటర్ నీటికి 5గ్రాములు చొప్పున కలిపి పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమం లో శాస్త్రవేత్తలు. సంధ్య రాణి, స్వాతి కుమారి, వ్యవసాయ అధికారి గొర్ల సూర్య ప్రకాష్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి : మాజీ ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - తెర్లాం : మండల కేంద్రం లో శనివారం బొబ్బిలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్నప్పల నాయుడు వైఎస్సార్ పార్టీ కార్యాలయం లో "బాబు స్యూరిటీ - మోసం గ్యారెంటి విశ్రుత స్థాయి మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్‌లో 33 పంచాయతీ ల కార్యకర్తలు హాజరు అయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే శంబంగి చిన్నప్పలనాయుడు బాబు స్యూరిటీ మోసం గ్యారెంటి, కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నారు అని అన్నారు. ప్రజలకు అప్పుడు కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారం లో చంద్రబాబు నాయుడు, పవన్కళ్యాణ్ వాగ్దానాలు చేస్తూ ప్రజలకు ప్రతి ఇంటికి సంతకాలు పెట్టి సూపర్ 6 పథకాలను అందచేస్తామని ప్రతి ఇంటికి బాండు పేపర్ ను అందచేశామని అన్నారు. అవన్నీ అమలు చెయ్యక పోగ ప్రతిపక్షం పై వైఎస్సార్ మాజీ మంత్రిలు పై, జెడ్పిటిసిలపై, క్రింద స్థాయి కార్యకర్తలు పై ఎదో ఒక చోట తప్పుడు కేసులు పెడుతు, రాష్ట్రం మొత్తం మీద వై సిపి కార్యకర్తలను, పార్టీ నాయకులను ఇబ్బందులు పెడుతున్నారు అని అన్నారు. ఇవన్ని తట్టుకుని నిజమయిన కార్యకర్తల, నాయకులు పార్టీ భలోపేతానికి ప్రజల్లో ప్రతి గ్రామం లోకి వెళ్లి మీటింగ్ లు పెట్టి వైఎస్సార్ పార్టీ నాయకత్వాన్ని నిల పెట్టుకుని ప్రభుత్వం చేపట్టిన ఎ ఏ హామీలను నెరవేర్చలేదో ప్రజలకు ఈ సమక్షం లో చంద్రబాబు నాయుడు పాలనలో ఎంత మొత్తన్ని ఇస్తామన్న హామీలను నెరవేర్చరో, ఇంకా ఎన్ని హామీలను నెరవేర్చలేదు అని అన్నారు. అలాగే రైతులకు పంట ఎరువులను అందించడం లో విఫలమయింది అని అన్నారు. బయటకు ఎరువులు కొనుక్కోవడానికి రైతులు కన్నీరు పెడుతున్నారు అని అన్నారు. ఈ సమస్యలు అన్నిటి పై వైఎస్సార్ నాయకులు, కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి వివరించాలని ఈ సమావేశం లో వివరించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే చిన్నప్పల నాయిడు తో పాటు. మండల నాయకులు నర్సుపల్లి బాబ్జి,వై సి పి పార్టీ రాష్ట్ర స్థాయి సెక్రటరీ బొమ్మి శ్రీనివాసరావు, వైఎస్సార్ సి పి రాష్ట్ర ఎస్సి సెల్ లీడర్ గర్బాపు రామారావు, వైస్ ఎంపిపి చేపేన. సత్యన్నరాయణ, మర్రపు. జగన్నాథం, వైస్ ఎంపిపి ప్రతినిధి అప్పలరాజు రాజు, వైసీపీ మండల నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదరికం నిర్మూలనే మన ధ్యేయం

విశాలాంధ్ర - విజయనగరం, కంటోన్మెంట్: జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ పథకం లోని భాగంగా శనివారం నాడు పేదరిక నిర్మూలన పథకానికి సంబంధించి జిల్లాకు కాన్ఫరెన్స్ హాల్లో న్యాయ అవగాహన సదస్సును ఏర్పాటు చేసిన ఈ సదస్సులో ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం బబిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆమే పేదరికం, మహిళా సాధికారతకు సంబంధించి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను, అదే విధంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ వారికి ఏ విధం పేదరిక నిర్మూలనకు సహాయ పడుతుందో తెలిపారు.జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ న్యూఢిల్లీ వారు రూపొందించిన పేదరిక నిర్మూలన పథకంలో భాగంగా విజయనగరం జిల్లాలోని స్వయం శక్తి సంఘాల కు చెందిన ఐదు గ్రూపులకు కోటి ఐదు లక్షల చెక్కును మెప్మా, మున్సిపల్ కార్పొరేషన్ విజయనగరము వారి సహకారంతో అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లాలోని పేదరికంలో ఉన్న మహిళలు గ్రూపులుగా ఏర్పడి ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు కు చెందిన స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. వ్యాపారము నిర్వహించే మహిళలు తయారు చేసే తినుబండారులో స్టాల్‌ను, డిజిటల్ లక్ష్మి అనే స్టాల్ను,ఎన్టీఆర్ పింఛన్ భరోసా తదితర స్టాల్స్ ని ఓపెన్ చేసి వారి యొక్క వివరములను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈ సహకారాలను అందిపుచ్చుకొని మహిళలు సాధికారత చెందాలని ఎవరిమీద ఆధారపడకుండా స్వయం శక్తితో తన కుటుంబాలను పోషించుకునే శక్తికి పిల్లలను భవిష్యత్తును తీర్చిదిద్దుకునే శక్తి సంపాదించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జివి చిట్టూ రాజు, లీడ్ బ్యాంకు మేనేజర్ వి.వి. రమణమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఏ.కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ పై యుద్ధం..

విశాలాంధ్ర - భోగాపురం : ప్లాస్టిక్ వాడకంపై భోగాపురం మేజర్ పంచాయతీ యుద్ధం ప్రకటించింది. స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా భోగాపురం పంచాయతీ పరిధిలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తున్నట్టు పంచాయతీ కార్యదర్శి జయమ్మ, గ్రామ పెద్దలు తెలిపారు.ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి శనివారం ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ఉన్న అన్ని షాపులు వద్ద ఉన్న ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, వాటర్ ప్యాకెట్లు ను స్వాధీనం చేసుకున్నరు. ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణాన్ని, జల వనరులను కలుషితం చేస్తున్నాయి. ముఖ్యంగా మైక్రోప్లాస్టిక్స్ వల్ల అనేక ఆరోగ్య సమస్యలు బారిన పడాల్సి వస్తుందన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకాన్ని మానివేయాలని, వస్త్ర సంచులు, ఇతర పర్యావరణహిత వస్తువులను ఉపయోగించమని కోరారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి ప్రయత్నించాలన్నారు. ఎవరైనా ఒకసారి వాడి పాడేసి ప్లాస్టిక్ వాడితే పెనాల్టీతో పాటు, లైసెన్సులు కూడా రద్దు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పయ్యమ్మ, కొమ్మూరు సుభూసన రావు, ఆళ్ల ఉదయ బాబు,వరుపుల సుధాకర్, రాంబాబు, జగదీష్, త్రినాథ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొండపల్లి

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతినగరం బాలుర హై స్కూల్ నందు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులతో అధికారులతో భారీ ర్యాలీగా నాలుగు రోడ్ల జంక్షన్ వరకు వెళ్లి మానవహారంగా ఏర్పడి స్వర్ణాంధ్ర పై ప్రతిజ్ఞ చేశారు. పరిసరాలు పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యపడుతుందని అనే విషయాన్ని గమనించాలని అన్నారు. అనంతరం ఎస్వీపీ షెడ్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జునరావు, ఎంపీడీవో బి కళ్యాణి, ఈవోపీఆర్డి సుగుణాకర్ రావు, గ్రామపంచాయతీ ఈవో జి జనార్దన్ రావు, కళాశాల హెడ్మాస్టర్, మరియు సిబ్బంది ఇతర శాఖల అధికారులు, టీడిపి నాయకులు ప్రదీప్ కుమార్, గంట్యాడ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అధికార స్వీకార వేడుక (ఇన్వెస్టిచర్)

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పట్టణంలో రింగ్ రోడ్డు వద్ద ఉన్ననారాయణ పైడితల్లి భవన్ లో శనివారం అధికార స్వీకార వేడుక (ఇన్వెస్టిచర్)"ను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగాం పాఠశాల ప్రధాన ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి, ఆర్.ఐ రవి కిషోర్ , కోఆర్డినేటర్ దుర్గా వరప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి చైర్మన్, ఎ.పి. స్టేట్ తూర్పుకాపు వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ పాలవలస యశస్విని ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల దశ నుండే ప్రజాప్రభుత్వపు విలువలను వివరిస్తూ, నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదిగి మన భారత జాతి ప్రగతిలో పాలు పంచుకునే దివ్వెలుగా ఎదగాలన్నారు, పోటీలో గెలిచిన విద్యార్థులకు నాయకత్వపు విలువలను తెలియజేస్తూ బాడ్జీలను అందించి వారిని మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. చిన్ననాటి నుండే విద్యార్థులకు నాయకత్వపు లక్షణాలను అలవాటు చేస్తున్న నారాయణ పాఠశాల సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర - విజయనగరం,కంటోన్మెంట్ : జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని అంగన్వాడీలు మౌలిక సదుపాయాలు కల్పించాలి అని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు.కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ చెందిన సిడిపిఓస్, ఏ సిడిపిఓస్ సూపర్వైజర్స్ తో జిల్లా కలెక్టర్సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని అంగన్వాడీ సెంటర్లకు టాయిలెట్ ఫెసిలిటీ, వాటర్ ఫెసిలిటీ, విద్యుత్ సదుపాయం కల్పించాలని, సొంత భవనాల లో నిర్వహిస్తున్న అంగన్వాడి సెంటర్లలో తప్పకుండా మౌలిక సదుపాయాలు ఉండాలని, మౌలిక సదుపాయాలు లేని అద్దె భవనాలను వెంటనే మార్చాలని ఆదేశించారు. విద్యుత్ సదుపాయం లేని సొంత అంగన్వాడి భవనాలకు వెంటనే విద్యుత్ సదుపాయం కల్పించాలని యస్ ఇ ఈపీడీసీఎల్ కి ఆదేశించారు. అదేవిధంగా తక్కువ బరువు ఉన్న పిల్లలు ఎందుకు తక్కువ బరువు ఉన్నారో పరిశోధించి తగు జాగ్రత్తలు తీసుకొని తక్కువ బరువు ఉన్నపిల్లలు బరువు పెరిగేటట్లు చూడాలని ఆదేశించారు.టీనేజ్ ప్రెగ్నెన్సీ బాల్యవివాహాలు తగ్గే విధంగా తల్లిదండ్రులలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు అభివృద్ధి,సాధికారత అధికారి విమల రాణి వివిధ మండలాలకు చెందిన సిడిపిఓ,ఏసీడీపీఓ, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

గ్రామాల్లో పార్టీ బలోపేతమే లక్ష్యం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతినగరం వైఎస్ఆర్సిపి మండల విస్తృతస్థాయి సమావేశం శనివారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. అనంతరం మాజీ శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి ఏమిటి గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గూర్చి వివరించారు. చంద్రబాబు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయడం లేదని దీనిని గ్రామాల్లో ప్రజల్లోకి మన పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల తరపున పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గార తౌడు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకట్రావు, ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, పార్టీ నాయకులు బెల్లాన త్రినాధరావు, కరణం ఆది నారాయణ, మండల సురేష్, కే పైడిపు నాయుడు, కర్రి రామునాయుడు, గేదెల ఈశ్వరరావు, రేగ సురేష్, మరియు మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.